




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 10 జనవరి 2026 పేజీలు 10




## ప్రపంచమే మనవైపు చూసేలా..ఫార్మారంగంలో

# రాణిస్తున్నాం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

2లో

ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతుంది



ఇ-సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న సీఎం

- జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యూర్ ప్యూర్‌పై ఆధారపడి ఉంది
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో సుజెన్ మెడికేర్ తయారీ యూనిట్
- దేశంలో ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం తెలంగాణ నుండే ఉత్పత్తి
- మన దగ్గర చదువుకుని వెళ్లిన వారే గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నారు
- నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదు
- పంచాయతీ వద్దు.. తెలంగాణకు నీళ్లే కావాలి
- రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం
- రావిర్యాల ఇ-సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ప్రారంభం



## గ్రామాల ప్రయాణ మార్గాలను మరింత మెరుగు పరుస్తాం..

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

2లో

## ప్రపంచ స్థాయి విద్యే భారత లక్ష్యం..

- దిశగా బిట్స్ పిలానీ అగ్రగామి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి,09):** ప్రపంచ స్థాయి విద్యను లక్ష్యంగా భారత్ చేస్తున్న ప్రయాణంలో బిట్స్ పిలానీ అగ్రగామిగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. బిట్స్ పిలానీకి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'బిట్సా గ్లోబల్ మీట్-2026 (బీజీఎం-26)' ఆరో ఎడిషన్ శుక్రవారం హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో ఘనంగా





ప్రారంభమైంది. ఈ సదస్సును గవర్నర్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎఫ్ఏసి) మరియు కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ (ఐఏఎస్), బీజీఎం-26 ఛైర్‌పర్సన్ అనిత సాకూరు, బిట్స్ గ్రూప్ వైస్‌చాన్స్‌లర్

మిగతా 2లో

## బ్లాక్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

### కైట్ ఫెస్టివల్‌లో పాల్గొని గాలిపటం ఎగురవేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 09):** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ పాఠశాలల వసతి గృహాల విద్యార్థినీ,విద్యార్థులకు గాలిపటాలను

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శనివారం
10 జనవరి 2026

## ప్రపంచమే మనవైపు చూసేలా...
# ఫార్మారంగంలో రాణిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

రంగారెడ్డి/ మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 9): ప్రపంచమే మనవైపు చూసేలా ఫార్మారంగంలో రాణిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఇ-సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతుందన్నారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యూర్ ఫ్యూర్‌పై ఆధారపడి ఉందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో సుజెన్ మెడికేర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం తెలంగాణ నుండే ఉత్పత్తి అవుతందన్నారు.మన దగ్గర చదువుకుని వెళ్లిన వారే గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నట్లు చెప్పారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు అడ్డంకులు పెట్టొద్దన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతుందని తెలిపారు.

**హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ..**

1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతుందన్నారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీలో గొప్ప సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భావనగా సుజెన్ మెడికేర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని తెలిపారు. క్యూర్, ఫ్యూర్, రేర్ మూడు భాగాలుగా తెలంగాణ అభివృద్ధి ఉంటుందని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక



వ్యవస్థ క్యూర్ ఫ్యూర్‌పై ఆధారపడి ఉంటుందని, ప్రపంచంలోని గొప్ప నగరాలతో హైదరాబాద్, తెలంగాణ పోటీ పడుతుందని, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్‌లతో తెలంగాణ పోటీ పడుతుందని, అందలో భాగంగా యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

**ఫార్మారంగంలో రాణిస్తున్నాం..**

దేశంలో ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ప్రపంచమే మనవైపు చూసేలా ఫార్మారంగంలో రాణిస్తున్నామని, మన దగ్గర చదువుకుని వెళ్లిన వారు గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నారని తెలిపారు. ఇది మనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**పంచాయతీ వద్దూ.. తెలంగాణకు నీళ్లే కావాలి**

తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీళ్ల సమస్యపై సీఎం స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయతీ కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటా, వివాదం కావాలా. పరిష్కారం కావాలా అని అడిగితే పరిష్కారం కావాలని కోరుకుంటానన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకించాలని పార్టీలకు విజ్ఞపత్తి చేస్తున్నాని పేర్కొన్నారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామన్నారు. ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న



ప్రాజెక్టుల అనుమతులు అడ్డంకులు పెట్టకండి.. అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదు.. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందన్నారు. పరిష్కారం కోరుకుంటున్నామని, రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాల కోసం, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందు కోసం పక్క రాష్ట్రాలతో మేం వివాదాలు కోరుకోవడం లేదు. అది ఏపీ అయినా? కర్నాటక అయినా? తమిళనాడు అయినా? పరస్పర సహకారమే కోరుటుంటున్నట్లు చెప్పారు. రాబోయే పదేళ్లలో భారత్ ఫ్యూచర్ సిటీలో ంటున్నామని గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చీఫ్‌విఫ్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ టి. నిర్మల జగ్గారెడ్డి, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి, తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, టీజీఐఐసీ వైస్ ఎండి శశాంక, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనావాజ్ ఖాసీ, టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధనరెడ్డి,మనిషారెడ్డి, హిమదీప్‌రెడ్డి, రినీష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, బుచ్చిరెడ్డి, సురేష్, రంజిత్‌రెడ్డి, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్



**మొదటిపేజీ తరువాయి...**

అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వేడుకలను సంతోషదాయక వాతావరణంలో నిర్వహించుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గాలిపటాల ఎగురవేతలో జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థినీ విద్యార్థులతో పాల్గొన్నారు. బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫామ్ లో తయారుచేసిన స్వచ్ఛమైన తేనెను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు.కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో జిల్లా వయోజన క్రీడల అధికారి సత్తార్, వివిధ వసతి గృహాల సంక్షేమ అధికారులతో తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి విద్యే భారత లక్ష్యం..



**మొదటిపేజీ తరువాయి...**

ప్రొఫెసర్ వి. రామగోపాల్ రావు, ఇన్వెంటస్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ ఎంజెల్ ఇన్వెస్టర్ కన్వల్ రేఖి, బీజీఎం-26 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మయూర్ పట్నాలా తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ....., బిట్స్ పిలానీ కేవలం విద్యా ప్రతిభకే పరిమితం కాకుండా, తరతరాలుగా నూతన ఆవిష్కరణలు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, భయంలేని జిజ్ఞాసను పెంపొందిస్తూ వస్తోందని అన్నారు. నేడు విద్య కీలక మలుపులో ఉందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, ఆటోమేషన్, డిజిటల్ మార్పులు విద్యా వ్యవస్థను మౌలికంగా మలుస్తున్నాయని తెలిపారు. ఏఐ ఇక భవిష్యత్తు కల కాదని, ఇది ఇప్పటికే విద్య, పాలన, ఆరోగ్య రంగం, పరిశ్రమలు, మానవ జ్ఞానాన్ని ప్రభావితం చేస్తోందన్నారు.ఏఐ డేటాను విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని, కానీ మానవ విచక్షణ, నైతికత, సృజనాత్మకత, కరుణకు అది ప్రత్యామ్నాయం కాదని గవర్నర్ స్పష్టం చేశారు. అందుకే విద్య లక్ష్యం యంత్రాలతో పోటీ పడడం కాదని, సమాజ హితానికి సాంకేతికతను దారి చూపగల మానవ విలువలను బలోపేతం చేయడమేనన్నారు. ఈ దృక్పథాన్ని బిట్స్ పిలానీ విద్యా స్వయం ప్రతిపత్తి, అనువైన పాఠ్య ప్రణాళికలు, అంతరశాఖీయ అధ్యయనం, ప్రాయోగిక విద్య ద్వారా సాకారం చేస్తోందని ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర సాంకేతిక వ్యవస్థతో అనుసంధానమై, ఆధునిక పదార్థాలు, జీవ సాంకేతిక విజ్ఞానం, వాతావరణ పరిష్కారాలు, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు వంటి రంగాల్లో బిట్స్ పిలానీ విశిష్టంగా ఎదుగుతోందని తెలిపారు. ఇలాంటి విద్యా కేంద్రాలు భారతదేశాన్ని కేవలం సాంకేతిక వినియోగదారుడిగా కాకుండా, స్థానిక అవసరాలకు అనుగుణమైన ఆవిష్కరణల సృష్టికర్తగా నిలబెడుతున్నాయని అన్నారు. బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ,.. వారి విజయాలే సంస్థ వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ వ్యాఖ్యలను ఉదహరిస్తూ, విశ్వవిద్యాలయాలకు పూర్వ విద్యార్థుల సంఘాలే ప్రాణవాయువులని, జ్ఞాన జ్యోతిని తరతరాలకు అందించడంలో వారి పాత్ర అమూల్యమన్నారు. విద్య వినయాన్ని, వినయం అర్హతను, అర్హత సంపదను, సంపద ధర్మాన్ని, ధర్మం సుఖాన్ని ఇస్తుందనే సూత్రం దానధర్మాలకు మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచి, సమాజాభివృద్ధికి, జాతీయ స్వయం సమృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ, సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్య దేశాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. కార్మిక శక్తి అభివృద్ధి, డిజిటల్ మార్పులు, నిరంతర అభ్యాసంలో బిట్స్ వంటి సంస్థలు జాతీయ భాగస్వాములుగా కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. బీజీఎం-26 ఛైర్‌పర్సన్ అనిత సాకూరు మాట్లాడుతూ...., ఈ సదస్సు వివిధ తరాల మధ్య సహకారానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని తెలిపారు. మొదటి రోజు ముగింపులో సంస్థ వారసత్వాన్ని, స్నేహబంధాలను ప్రతిబింబించే సంప్రదాయ ఖవ్వాలీ ప్రదర్శనతో కూడిన సాంస్కృతిక కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

# గ్రామాల ప్రయాణ మార్గాలను మరింత మెరుగు పరుస్తాం..

- అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాధ్‌నగర్ టూ చేగూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 09 ):** గ్రామాల ప్రయాణ మార్గాలను మరింత మెరుగు ఎరుస్తాం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ నుండి చేగూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 19.40 లక్షలతో బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహించారని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అలసత్వం సరికాదని, నిస్వార్థంగా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు మార్గాలను మెరుగు పరిచి ఆదర్శంగా



నిలుపుతానని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా చేగూరు బుగ్గోనిగూడ, చంద్రాయనగుట్ట, మామిడిపల్లి గ్రామాలకు అనుసందానంగా ఉన్న షాద్‌నగర్ రోడ్డు ఆధ్వానంగా మారి రాకపోకలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని ఇక ఆయా గ్రామాల ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగుపడిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పాటు పడే వారిని గుర్తిస్తారు అని ప్రలోభాలకు పాల్పడేవారిని కాదని అన్నారు. ఎన్నికలు ఏవైన విజయం కాంగ్రెస్ పార్టీదే అని, ప్రజలు ప్రజాప్రభుత్వంపై ఎంతో సంతృప్తితో ఉన్నారని తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన ప్రజా ప్రతినిధి వీర్లపల్లి అంటూ కొనయాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలకు పోచారం డివిజన్ సిద్ధం : సామల సందీప్ రెడ్డి

- చౌదరిగూడలో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు
- మహిళలకు కళాత్మక వేదిక, భారీ నగదు బహుమతులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోచారం డివిజన్‌లో రంగుల సందడి మొదలుకానుంది. డివిజన్ పరిధిలోని చౌదరిగూడ గ్రామ పంచాయతీ సమీపంలో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి తెలిపారు. మహిళల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామీణ మహిళల కళాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా ముత్యాల ముగ్గుల పోటీలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు సందీప్ రెడ్డి వివరించారు. మొదటి బహుమతిగా రూ.25,000, రెండో బహుమతిగా రూ.15,000, మూడో బహుమతిగా రూ.10,000, నాలుగో బహుమతిగా రూ.5,000 నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని స్పష్టం చేశారు. ముగ్గుల కోసం అవసరమైన రంగులను అక్కడికక్కడే అందజేస్తామని, ముగ్గుల పోటీకి 60 నిమిషాల సమయం కేటాయిస్తామని తెలిపారు. ఒక్కో బాక్స్‌లో ముగ్గురు మహిళలు మాత్రమే పాల్గొనాలని స్పష్టం చేశారు. పోటీలకు ముందు అక్కడే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చాలని సామల సందీప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పోటీల అనంతరం పాల్గొన్న వారందరికీ భోజన ఏర్పాట్లు కూడా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామీణ మహిళల సృజనాత్మకతకు వేదికగా నిలవనున్న ఈ ముత్యాల ముగ్గుల పోటీలు సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని సందీప్ రెడ్డి తెలిపారు.

# మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 9): ముస్లిం మైనారిటీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని మైనారిటీ నాయకుడు ఎస్.ఎం.గౌసన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మైనారిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వాలు ముస్లిం, మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలోని (కొడంగల్, కోస్గి, మద్దూర్) మూడు మున్సిపాలిటీల్లో ఒక్క మున్సిపాలిటీలోనైనా మైనారిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించాలన్నారు.

# ఈనెల 11న బిఆర్ఎస్ నేత సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 09): సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెప్పే సంక్రాంతి పురస్కరించుకొని నిర్వహించనున్న ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సామల సందీప్ రెడ్డి కోరారు. ఈనెల 11న చౌదరిగుడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించే మైదానంలో ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతికి అక్కా చెల్లెళ్లకు చిరు కానుకగా నిర్వహించు ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని, పోటీల్లో మొదటి బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ. 10వేలు, నాలుగో బహుమతిగా రూ.5వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే ప్రతి మహిళ ముగ్గురు సహాయకులను మాత్రమే తోడుగా తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, వెంకటాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్,నాయకులు నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, మంద స్వామి దాసు, పులికంటి రాజశేఖర్ రెడ్డి, దుర్గరాజు తదితరులు ఉన్నారు.

# గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం

## – ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : పెద్దేముల్ ఎస్ఐ శంకర్





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 09): గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం అని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంకు సరిహద్దులో ఉన్న ఓంలానాయక్ తండాల్లో సీసీ కెమెరాల వల్ల కలిగే లాభాల గురించి శుక్రవారం గిరిజనులకు ఎస్ఐ శంకర్ తెలియచేశారు. ఓ సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు.సీసీ కెమెరాలు గ్రామాలల్లో ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో ఏలాంటి గొడవలు జరిగిన, అనుమానితులు గ్రామానికి వచ్చిన , కొత్త వారు గ్రామాలల్లో పర్యటించిన సీసీ కెమెరాలతో సులువుగ గుర్తించ వచ్చన్నారు. గ్రామ సర్పంచ్ సుమిత్రబాయి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకుంటామన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం తప్పకుండా ఉండాలన్నారు.ఓంలానాయక్‌తండా అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో తప్పకుండా నిధులు తెస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి షాక్....

- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాస్నం సర్పంచ్ కె.సురేఖ
- రాస్నం గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హమీ ఇచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





యాలాల, మేజర్ న్యూస్ (జనవరి 09):మండల పరిధిలోని రాస్నం గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసంలో రాస్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచి కావలి సురేఖ, వార్డు సభ్యులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే గ్రామా అభివృద్ధి జరుగుతుందని,గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలనే ప్రజలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.అభివృద్ధి చేసే వాళ్ల సమక్షంలో కలిసి పనిచేస్తామని,ఎమ్మెల్యే నాయకత్వంలో తాండూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తున్నందున కాంగ్రెస్ పార్టీలో చేరామని సర్పంచు కావాలి సురేఖ తెలిపారు.వారివెంట అగ్గనూర్ మాజీ సర్పంచ్ కావలి భీమప్ప,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి జిల్లా ఆసుపత్రికి సీఎస్ఆర్ చేయూత....

★ఆపరేషన్ థియేటర్‌కు అధునాతన వైద్య పరికరాల అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,09):మల్కాజ్‌గిరి జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జన కళ్యాణ సమాఖ్య (జె.కె.ఎస్) సమన్వయంతో మిత్సుబిషి ఎలివేటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన అధునాతన వైద్య పరికరాలను అందజేసింది.ఈ కార్యక్రమంలో మిత్సుబిషి సంస్థ తరఫున రీజినల్ హెడ్ ముహిదీన్ అబ్దుల్ ఖాదర్, అడ్వైజరీ సభ్యుడు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్‌తో పాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ సునీత, జీజీహెచ్ సూపరింటెండ్ డాక్టర్ రాధ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సంగీత్, ఆర్ఎంఓ డాక్టర్ శివకిరణ్‌తో పాటు వైద్య, పారా మెడికల్ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అలాగే జన కళ్యాణ సమాఖ్య (జె.కె.ఎస్) నుంచి సీఈవో నిధిల్ వర్గీస్ మరియు సమాఖ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆపరేషన్ థియేటర్‌కు అందించిన ఈ ఆధునిక పరికరాల వల్ల జిల్లా ఆసుపత్రిలో శస్త్రచికిత్సల నాణ్యత మరింత మెరుగుపడుతుందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వైద్యులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి సీఎస్ఆర్ కార్యక్రమాలు ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నూతన ఆర్డీవోకు రైతుల శుభాకాంక్షలు...

★ రైతుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని వినతి



శామిర్ పేట, మేజర్ న్యూస్(జనవరి,09):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర రెవెన్యూ డివిసన్ కు నూతనంగా నియమితులైన ఆర్డీవోను మేడ్చల్ జిల్లా రైతు సమైక్య సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మేడ్చల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆర్డీవో రాజేష్ కుమార్ ను కలుసుకొని, సాగునీటి సమస్యలు, పంటల కొనుగోలు, భూసంబంధిత అంశాలు, రైతు సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వివరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ స్థాయిలో సత్వర చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్య క్రమం లో రైతులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సింగిశెట్టి ఆంజనేయులు, కమతం జగన్ మోహన్ రెడ్డి, ఎడ్ల సుధాకర్ రెడ్డి, తాళ్ల నరసింహారెడ్డి, గడీల సంజీ వరెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, మేడసాని నరసింహారెడ్డి, నెల్లుట్ల ఆంజనేయులు, కొమ్మిడి శోభ, కొమ్మిడి దామోదర్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్‌తో పాటు పలువురు రైతు లు పాలొ న్నారు.రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో రాజేష్ కుమార్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# విద్యార్థులకు ఉచిత నోటు బుక్స్ పంపిణీ...



ఫరూఖ్‌నగ ర్, మేజర్‌న్యూస్( జనవరి 09 ) :విద్యార్థులకు ఉచిత నోటు బుక్స్ పంపిణీ చేశారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ ఆధ్వర్యంలో నియోజకరవ్గ ఆర్యవైశ్య వ్యాపురుల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్స్ పంఫిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు పంపిణీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల భవానిప్రసాద్, ఎల్కుర్తి నారాయణ, మురళీధర్, నీల రవీంధర్, యశ్వంత్‌రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు సర్వే, భూసేకరణను తక్షణమే నిలిపివేయాలి

★బాధిత రైతులతో కలిసి అధికారులతో మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డిల వాదన



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 09): గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు సర్వేను, పేద, మధ్యతరగతివర్గాల రైతుల భూసేకరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు డిమాండ్ చేశారు.గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులందరికి ప్రభుత్వం సరైన పరిహారంతో పాటు భూములు కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించే వరకు అండగా తాముంటామని వారు పేర్కొన్నారు..ఈ మేరకు శుక్రవారం సర్వే, భూసేకరణ అధికారులతో వారు రైతులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న రైతులంతా ఉన్న కొద్దిపాటి భూమి కోల్పొతే తమ కుటుంబాలు రోడ్డునపడతాయని వాపోతున్నట్లు తెలిపారు. రైతులకు ప్రస్తుత భూముల ధరలకు అనుగుణంగా సరైన పరిహారం అందడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని, లేనియెడల రైతుల పక్షాన నిలిచి భూములు కోల్పోతున్న రైతన్నల కొరకు తాము నిరాహార దీక్షకైనా వెనకాడబోమని దశరథ్‌నాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డిలు పేర్కొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం వల్ల తమ ప్రాంతంలో సామాన్య ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని, భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతన్నలు రోడ్డున పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అంతేగాకుండ భూసేకరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని వారు విమర్శించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ శివారు ప్రాంతంలో భూసేకరణ పేరిట రైతులను వేదనకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఒకవైపు ఫార్మా భూముల కొరకు బాధిత రైతులు కొన్ని నెలలుగా ఇల్లు వాకిలి వదిలి ఆందోళనబాట పట్టారని, తాజాగా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు బాధిత రైతులు సైతం రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని దశరథ్‌నాయక్, లక్ష్మినర్సింహ్మారెడ్డిలు విచారం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోని వంద అడుగులతో విశాల రహదారులు ఉన్నప్పటికీ ప్రధానంగా ఆర్‌ఆర్ నుండి త్రిబుల్ ఆర్ వరకు ఏకంగా 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉరకలు, పరుగులు పెడుతుందన్నారు. రహదారి నిర్మాణానికి భూములు ఇస్తున్న రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని మండిపడ్డారు. రైతులు హైకోర్టును ఆశ్రమించి తమ భూముల్లో రోడ్డు నిర్మించకుండ స్టే తెచ్చుకున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అవేవీ పట్టించుకోకుండా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిందని, రైతులకు పూర్తి న్యాయం చేయకుండా పనులు మొదలు పెడితే రైతులకు బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉండి రైతుల కోసం నిరాహార దీక్ష చేయడానికి కూడ వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ జోగు వీరయ్య, కడ్తాల్ బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు, నాయకులు రాఘవరెడ్డి, జంగయ్య, శంకరయ్య, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, శివ, చంద్రయ్య, శివ, వెంకటయ్య, యాదయ్య, భూనిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 09) కాంగ్రెస్ పాలనలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు చెప్పారు శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్తు, మహిళా సంఘాలకు రుణాలు వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు పూసల సత్యం, కృష్ణ నాయక్, పూసలి వెంకటేష్, శ్రీను, అబ్దుల్ అలీం, ఫరీద్, నాజర్, మహేష్, కుమార్ గౌడ్, నరేందర్, జంగయ్య, గణేష్, కిరణ్, వెంకటేష్, రమేష్, భాస్కర్ గౌడ్. ధనమ్మ. అనసూయ. నవనీత. కాలి సంధ్యారాణి, వెంకటమ్మ, లక్ష్మమ్మ, బాలమ్మ, కమల, వరలక్ష్మి, బుజ్జి, వసంత తదితరులు పాల్గొన్నారు.

# దూసకల్ ప్రభుత్వ పాఠశాలలో అలరించిన విద్యార్థుల ముగ్గులు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 09 ):మండల పరిధిలోని దూసకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అందమైన రంగవల్లికలతో చూపలరును అలరించారు. శుక్రవారం పాఠశాలలో సంక్షాంత్రి పండగ సందర్భంగా విద్యార్థులు తమ చిట్టి చేతులతో ముగ్గులు వేసి రంగులు అద్దారు. అనంతరం విద్యార్తులకు గ్రామ సర ్పంచ్ జ్యోతిర్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంధర్‌రెడ్డి, ఎస్‌బిఐ మేనేజర్ ఎలిజబెత్ తదితరులు బహుమతులను ప్రాధానం చేశారు. ఈసంధ ర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల సంసృతి సంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు. సంక్రాతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాల కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిదంగా పలువురు నూతన గ్రామ సంచాయతీ పాలకులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు అంజి, ఖాజాపాషా, రాజు, మహేష్, గోవర్ధన్, కవిత, జ్యోతి, నర్సమ్మ, చంద్రమ్మ, పంచాయతీ సెక్రటరీ ఆరాధన, ఉపాధ్యాయులు శైలజ, సతీష్, రెడ్యాలాల్, వెంకటేష్, శివరాములు, సంతోష్‌బాబు, శ్రీనివాస్, శిరీష, సర్ఫరాజ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి




జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 09):సంక్రాంతి, రంజాన్ పండుగల నేపథ్యంలో జల్ పల్లి డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జల్ పల్లి బిఆర్‌ఎస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు గురువారం జల్ పల్లి డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ నెలలో సంక్రాంతి, అలాగే రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పండుగల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శానిటేషన్, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. అలాగే గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతరకు,పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, సయ్యద్ హుస్సేన్, మేరాజ్ ఖాన్, గఫర్ భాయ్, బర్కత్ అలీ, ఫరాన్, సైద్ పటేల్, ఇద్రిస్, అబ్బాస్, ఆరిఫ్, ఎండి గౌస్,మాఖ్దూం పటేల్, జావీద్, జీషాన్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ఏవైనా గెలుపే లక్ష్యం:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 09):ఎన్నికలు ఎప్పుడు జరిగిన గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లెలి గూడా క్యాంప్ ఆఫీసులో జిహెచ్‌ఎంసి జల్ పల్లి డివిజన్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బిఆర్‌ఎస్ దే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో అనే అలసత్వం వదిలి ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. జిహెచ్‌ఎంసి ఎన్నికలకు ఇప్పటినుంచి అందరూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జల్ పల్లి డివిజన్ పరిధిలో విస్తృతంగా అభివృద్ధి పనులను చేపట్టామని, జల్ పల్లి, శ్రీరామకాలనీతోపాటు మామిడిపల్లిలో చేసిన అభివృద్ధి మనకు శ్రీరామరక్షగా నిలుస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తే ప్రతి ఎన్నికల్లో విజయం మనదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి జల్ పల్లి డివిజన్ బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## పంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలో వీధిలైట్ల ఏర్పాటు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 09):కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామంలో వీధి లైట్లు లేక ప్రజల ఇబ్బందులు గుర్తించి గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవినర్సింహ్మాగౌడ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వీధి లైట్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డులలో ప్రజల ఇబ్బందులను దూరం చేయడానికి 50 వీధి లైట్లు ఏర్పాటుచేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు నింగ్యారి యాదగిరి, శ్రీకాంత్, గ్రామనాయకులు బొద్దు కృష్ణయ్య, జంగయ్య, క్రిష్ణ, అంజమ్మ, లక్ష్మయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో సంక్రాంతి శోభ... ముగ్గులతో కళకళ...

## ★ఉద్యోగుల్లో ఉత్సాహం నింపిన కలెక్టర్ సతీమణి డాక్టర్ సాయి రాధా మనోహర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి,09):మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా టీజీవోల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కలెక్టరేట్‌ను కళల వేదికగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సతీమణి డాక్టర్ సాయి రాధా మనోహర్ ముగ్గుల పోటీలను ప్రారంభించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకలని ఆమె పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు కార్యాలయ వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మారుస్తాయని తెలిపారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులు వేశారు. సంప్రదాయ నమూనాలు, సాంస్కృతిక ప్రతీకలు, వినూత్న ఆలోచనలతో రూపొందించిన ముగ్గులు అందరి దృష్టిని ఆకర్షించాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్, జిల్లా విద్యాధికారి విజయ కుమారి, బీసీ సంక్షేమ అధికారిణి ఝాన్సీరాణి, లా ఆఫీసర్ చంద్రావతి పాల్గొని ముగ్గులను పరిశీలించి విజేతలను ప్రకటించారు. డీఆర్‌డీఓ పీడీ సాంబశివరావు విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే టీజీవోల జనరల్ సెక్రటరీ కురుమూర్తి, జాయింట్ సెక్రటరీ ఆనంద్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కలెక్టరేట్ ప్రాంగణమంతా ముగ్గుల కళతో, సంక్రాంతి ఉత్సాహంతో పండుగ శోభను సంతరించుకుంది.

# గౌడ్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జీని కలిసిన బాలగోని వెంకటేష్ గౌడ్...

## ★ఎన్నికల సమయంలో ఇచ్చిన ఐదు హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గౌడన్నలకు ఇచ్చి ఐదు హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి అమలు దిశగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బాలగోని వెంకటేష్ గౌడ్ గురువారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జీ మీనాక్షి నటరాజ్ మరాద్య పూర్వకంగా కలసి వివరించినట్లు తెలిపారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఎన్నో పోరాటాలు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాని అధికారంలోకి తెచ్చుకొని రెండు సంవత్సరాలు గడిచిన ఎన్నికల సమయంలో గౌడన్నలకు ఇచ్చిన ఐదు హామీలను అమలుకు నోచుకోలేక పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. వైన్స్ షాపులలో, బార్లలో గౌడ్లకు 25శాతం రిజర్వేషన్లు కల్పిస్తాపని చెప్పి నేటికి పట్టించుకోవడం లేదని, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేసే విధంగా గెజిట్ విడుదల చేస్తామని, ట్యాంక బండ్ పై పాపన్న గౌడ్, విగ్రహం పెడుతామని భూమి పూజ చేసి ఆరునెలలు గడిచిన ప్రభుత్వం ఆదిశగా పనులు ముందుక సాగడం లేదని మీనాక్షి నటరాజన్ కు వివరించినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా తాటి చెట్టుపై నుండి పడి మరణించిన గౌడన్నలకు 10లక్షల పరిహారం, ప్రమాధవశాత్తు చెట్టుపై నుండి పడి అంగవైకల్యం కలిగినా 10లక్షల పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, చెర్లపల్లి రైల్వే టర్మినల్ కు పాపన్న గౌడ్ పేరు పెట్టే విధంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రభుత్వం తరుపున కృషి చేయాలని కోరినట్లు వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి :కరణ్‌కోట్ ఎస్ఐ వినోద్ రాథోడ్

## ★జినుగుర్తిలో పోలీస్ కళా బృందంతో ప్రజలకు అవగాహన ..



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 09):యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కరణ్‌కోట్ ఎస్ఐ వినోద్ రాథోడ్ సూచించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల ఆదేశాలమేరకు తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య ఆదేశాలతో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జినుగుర్తి గ్రామంలో పోలీస్ కళ బృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.... యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 87126 70052మొబైల్ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. డయల్ 100, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, సీసీటీవీ కెమెరాలు, వృద్ధ తల్లితండ్రుల సంరక్షణ, మరియు సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ ఆప్స్ పై నాటిక ద్వార ప్రదర్శన చేస్తు, 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి, మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, అలాగే తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడపతి చరణ్, గ్రామ పెద్దలు రామ్ లింగారెడ్డి, ఏఎస్ఐ పవన్, పోలీస్ కళాబృందం, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే పత్రిక సూర్య...

▶▶ కార్ల్ బ్యాడ్మెంటన్ అకాడమీ నిర్వాహకుడు మూలే మధుసూదన్

▶▶ సూర్య దినపత్రిక క్యాలెండర్ 2026 ఆవిష్కరణ



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 09):ప్రజల పక్షాన పోరాడే పత్రిక సూర్య దినపత్రిక అని కార్ల్ బ్యాడ్మెంటన్ అకాడమీ నిర్వాహకుడు మూలే మధుసూదన్ అన్నారు. పత్రికలు ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నాయని కొనియాడారు. సూర్య దినపత్రిక దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు శ్రీధర్ బాబు, కుమారస్వామి, మహేష్, వంశీ, తేజ, జయరాం, యోగి, శివ,దేవేందర్, సుధీర్, వెంకట్, ఈశ్వర్, వేణు, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# తాండూరులో అన్నదానం చేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

## ★240మందికి అన్నప్రసాద వితరణ చేసిన ప్రతినిధులు



తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 09):తాండూరు టౌన్ లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. హంగర్ రిలీఫ్ వారోత్సవాలు ఇంటర్నెష నల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్బంగా మూడోవ రోజు ఈ అన్నా దానం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎస్ బీ కంప్లెక్స్, బస్ స్టేషన్ రోడ్ ప్రాంతం లో ఉండే రోజు వారి కూలీలకు ఈ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరన్ బసప్ప, (శరన్ ) ప్రతినిధులు మంకల్ నటరాజ్, గౌరీ శంకర్, ఓం ప్రకాష్ సోమని, వినోద్ జైన్, బోజి రెడ్డి, వర ప్రసాద్, గోపాల కృష్ణ, కల్వ రవిశంకర్, సంగప్ప, జయంత్, నిహార్ సోమని, సంతోష్ స్వామి, అనిల్ రాథోడ్, ప్రముఖవ్యాపార వేత్త ఓం ప్రకాష్ పార్తని, ఇతర క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# చెడును నాశనం చేసి మంచిని సృష్టించే తల్లి కాళిక మాత

## ★ మందిపాల్ సర్పంచ్ నాగరాజ్ యాదవ్ ★ఘనంగా కాళికామాత అమ్మవారి బోనాలు





చౌడాపూర్,మేజర్ న్యూస్( జనవరి 09): చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ మక్త వెంకటాపూర్ జంట గ్రామాలలో శుక్రవారం రోజు కాళికామాత అమ్మవారి బోనాలు జంట గ్రామాలైన సర్పంచ్ నాగరాజ్ యాదవ్,జరుప్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కాళికా మాత హిందూమతంలో సమయం, మార్పు, సృష్టి, విధ్వంసం, మరణానికి సంబంధించిన ముఖ్యమైన దేవత, శక్తి స్వరూపిణి, ఆదిశక్తి రూపం అని ఆమె దుర్గా దేవత నుండి ఉద్భవించింది అని అమాయకులను రక్షించడానికి పుట్టిన తల్లి వలె చెడును నాశనం చేస్తు, భక్తులకు రక్షణ మరియు మోక్షాన్ని ప్రసాదిస్తుందని, ఆమెను విశ్వానికి తల్లిగా, ప్రధాన శక్తిగా భక్తులు పూజిస్తారు. ఆమె సాధారణంగా నల్లగా, అనేక చేతులతో, పొడవాటి నాలుకతో, మానవ చేతులతో చేసిన నెక్లెస్, తలల నెక్లెస్ ధరించి ఉంటుంది, కానీ ఆమె భక్తులకు తల్లిలా ఆశీర్వదిస్తుందని పలువురు భక్తులు అన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

## ★కుస్మసముద్రం సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 09): గ్రామంలో ఉన్న ప్రతిభ ఉన్న క్రీడా కారులను ప్రోత్సాహిస్తానని కుస్మ సముద్రం సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తనవంతుగా 10వేల రూపాయలు మొదటి బహుమతిగా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గందె ప్రసన్న కుమార్, డ్యాగ శ్రీశైలం, దోరెపల్లి.శ్రీనివాస్, వాలీబాల్ అసోసియేషన్ టీం గజ్జి ప్రేమ్ కుమార్, మోత్కూరి శ్రీనివాస్, వడ్ల వెంకన్న, శంకర్, భాస్కర్, రాంరెడ్డి, శ్రీరామ్, మహేష్, రమేష్, ధర్మరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంత్రి సంబురాలు..

షాద్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 09 ) : పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంత్రి పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగు రంగుల రంగవల్లికలు వేసి బోగి మంటలు వేసి పాలు పొంగించి సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్భంగా పాఠశాల ఏజీఎం వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాధవిలు పాల్గొని విద్యార్థులతో కలిసి గాలిపటాలు ఎగరవేశారు. సరదాల పండగ సంక్రాంత్రి అని, చిన్నపెద్దలు ఎంతో ఉత్సాహంగా గాలిపటాలు ఎగరవేస్తారని తెలిపారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను గౌరవించి కాపాడుకుందాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చేయి చేయి కలిపి..అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు

- ఇర్విన్ జి.పి 6వ వార్డులో రోడ్డు మధ్యలో ఉన్న బోర్‌కు మరమ్మత్తు పనులు చేయించి ప్రజల సౌలభ్యం కొరకు రహదారి పక్కన కులాయిల ఏర్పాటు
- ప్రజల ఇబ్బందులు గుర్తించి నూతనంగా విద్యుత్ స్థంబాల ఏర్పాటుతో సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గానికి కాలనీవాసుల కృతజ్ఞతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): ప్రజాసమస్యల పరిష్కారంపై పరిపూర్ణ అవగాహన, ప్రజలకు మంచిచేయాలన్న తపన కలిగిన యువతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మేలు జరుగుతుందనేందుకు మాడ్గుల మండలం ఇర్విన్ సర్పంచ్, ఉపసర్పంచ్ మొదలు పాలకవర్గసభ్యులే నిదర్శనం. గత నెల 17న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో ఇర్విన్ సర్పంచ్‌గా కాంగ్రెస్‌కు చెందిన బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్‌గా, 6వ వార్డుసభ్యులుగా యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌తో పాటు వివిధ పార్టీల మద్ధతుతో గెలుపొందిన వార్డుసభ్యులంతా చేయి చేయి కలిపి ఇర్విన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని తీర్మాణించుకున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఇర్విన్ గ్రామపంచాయతి 6వ వార్డులో రోడ్డు మధ్యలో ఉన్న బోర్ పాడై గతకొంత కాలంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారగా విషయం తెలుసుకున్న సర్పంచ్ కోటయ్య, ఉపసర్పంచ్ దళపతిగౌడ్‌లు వార్డులో పర్యటించి ప్రజలను ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రోడ్డు మధ్యలో ఉన్న బోర్‌ను అండర్‌గ్రౌండ్‌లోకి మార్పించడంతో పాటు అట్టి బోర్‌కు మరమ్మత్తు చేయించి ప్రజల సౌలభ్యం కొరకు రహదారి పక్కన కుళాయిలు ఏర్పాటుచేయించి శుక్రవారం పాలకవర్గసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి బోర్‌ను ప్రారంభించారు. అదేవిధంగా కాలనీలో శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్థంభాల స్థానంలో



సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి 3 కొత్త స్థంభాలు ఏర్పాటుచేయించి వైరింగ్ పూర్తి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలకు తాగునీటి, పారిశుధ్య, విద్యుత్ సమస్యలు తలెత్తకుండ పంచాయతి పాలకవర్గం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. రోడ్డు మధ్యలో రాకపోకలకు అడ్డంకిగా ఉన్న బోర్‌ను భూ అంతర్భాగంలో ఏర్పాటుచేసి, నూతనంగా కుళాయిలను ఏర్పాటుచేయడంతో కాలనీవాసులు పంచాయతి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు బావండ్లపల్లి నరేష్, దామర్ల మౌనిక, గోరటి అరుణమ్మ, జవాజీ శంకర్, అల్లె మల్లేష్‌యాదవ్, ఆరెకంటి కిరణ్, దివ్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు యాదయ్య, పగడాల కొండయ్య, ,బొడ్డు శంకర్, పగడాల ధర్మ, జవాజి మొగులాల్, సురిగి ఆంజనేయులు, సలీం, బాతుక కొండల్, మోతిలాల్, కాలనీ వాసులు పగడాల అంజయ్య, కాశయ్య, తిరుపతయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులాల కార్యదర్శితో ముగిసిన ఉద్యోగ సంఘాల భేటీ

**- సమావేశంలో పాల్గొన్న టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఈ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు - విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘ చర్చ**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 09):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాల/కళాశాలలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై చర్చించేందుకు ఆ సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్ వివిధ ఉద్యోగ సంఘాలతో మాసబ్ ట్యాంక్ లోని సంస్థ ప్రధాన శుక్రవారం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుత టైం టేబుల్ మార్పు, నైట్ స్టే డ్యూటీల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు, నైట్ స్టే డ్యూటీలకు ప్రత్యేకంగా వార్డెన్ లను లేదా నైట్ వాచ్మెన్ల నియామకం, సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు లాంటి ఆర్థికేతర సమస్యలను త్వరలో పరిష్కరించే ప్రయత్నం చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. అన్ని క్యాడర్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించటం, పెండింగ్ డిఎ ఎరియర్స్ విడుదల, పారిటీ స్కేల్స్ అమలు లాంటి ఆర్థిక విషయాలపై చర్చ జరిగింది. ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైన త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్యదర్శి తెలిపారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు సంస్థ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ మరియు జూనియర్ లెక్చరర్ పోస్టుల పదోన్నతుల్లో 70% ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు, ప్రిన్సిపల్ పదోన్నతులు మొత్తం ఇన్సర్విస్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలో కామన్ స్టాపింగ్ పాటర్న్ అమలు చేయటం, అదనపు హెల్త్ సూపర్వైజర్ల నియామకం, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, ప్యారిటీ స్కేల్స్ అమలు చేయటం లాంటి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ప్రధాన సమస్యలను ఓపికతో విన్న కార్యదర్శి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ సక్రునాయక్, డిప్యూటీ సెక్రటరీ డి.శ్రీనివాస్, పిఎస్ శర్మ, వివిధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 08):హైదరాబాద్‌లోని గాంధీభవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించి నిర్వహించగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో పీసీసీ, డీసీసీ కమిటీల బలోపేతం, పార్టీని గడ్డస్థాయిలో మరింత పటిష్టం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే రానున్న మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహాలు రూపొందించడంపై నేతలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రజాదరణ పొందిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుట్రపూరితంగా రద్దు చేయడం, పేరు మార్చే ప్రయత్నాలను తీవ్రంగా నిరసిస్తూ తీర్మానం చేశారు. ఈ పథకాన్ని పాత పేరుతోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 25 వరకు జరగనున్న "బచావో సంగ్రామ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

## సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాద్యక్షుడిగా నాగిళ్ల వెంకట్



కేశంపేట, మేజర్‌న్యూస్ (జనవరి 09): సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా లింగందన సర్పంచ్ నాగిళ్ల వెంకట్ నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చక్కటి వెంకటేశ్ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగందన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్‌కు నియామక పత్రం అందజేశారు. కేశంపేట మండలం లింగందన గ్రామానికి చెందిన నాగిళ్ల వెంకట్ ఉపాద్యాయ వృత్తిలో ఉంటూనే సమాజ సేవ పట్ల ఆక ర్షితుడిగా ఉంటూ పలు కార్యక్రమాలు చేపట్టాడు. ఇటీవలే ముగిసిన పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్‌గా గెలిచిన వెంకట్ సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాద్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ బవనాల్లోకి మార్చండి...?

**-. రంగారెడ్డి జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అపిసర్ రంగారావు పరిశీలన.**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:9): మండల కేంద్రంలో ఉన్న ప్రస్తుత ఎం పి డి ఓ భవనము ఎక్కడికి తరలిండానికి వీలు లేదు అని మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు అఖిల పక్ష సమావేశం అనంతరం ప్రస్తుత అద్దె బావన యజమాని నాకు ఒక్క సంవత్సరం పాటు నాకు అద్దె వద్దని కోనేరు శ్రీనివాస్ తెలిపారు. అందరి సమక్షంలో లిఖిత పూర్వకంగా నోట్ వ్రాసి ఇవ్వడం తో అధికారులు, నాయకులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, స్థానిక సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్, ఎం పి ఓ, హన్మంతు రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధ్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేయాలి

### చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 09) : రైతులు యాసంగి పంటలుగా వేరుశనగా, మొక్కజొన్న, వరి పంటలు సాగుజేయడం జరిగింది. రైతులు సాగుచేసిన పంటలకు విధ్యుత్ సప్లైలో ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవసాయ బోరు మోటర్లకు సప్లై చేసే త్రీపేస్ కరంటు సక్రమంగా అందించాలని చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం విధ్యుత్ అధికారులను కోరారు. చుక్కాపూర్ సబ్ స్టేషన్‌లో గతంలో ఉన్న 5ఎంవి ట్రాన్స్ఫార్మర్ స్థానంలో శుక్రవారం కొత్తగా 8ఎంవి ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసున్న సర్పంచ్ మాకం వీరేశలింగం శుక్రవారం చుక్కాపూర్ సబ్ స్టేషన్‌ను సందర్శించి గతంలో రైతుల వ్యవసాయ బోర్లకు అందిస్తున్న త్రీఫేస్ కరెంటు సాయంత్రం 4:30 నుడి 5:30వరుకు పొడిగించాలని తలకొండపల్లి విధ్యుత్త్ ఏఈ విజయ్‌ను కోరగా వెంటనే స్పందించిన ఏఈ విజయ్ సాయంత్రం 5:30 నిమిషాల వరకు సప్లై చేయుటకు అంగీకరింటడం జరిగిందని సర్పంచ్ వీరేశలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేశలంగంతో పాటు విధ్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం...

▶▶ కీసర సీఐ కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు

▶▶ వాహనదారులకు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై కీసర పోలీసుల అవగాహన సదస్సు







కీసర,మేజర్ న్యూస్,(జనవరి 09):రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కీసరలోని శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల విద్యార్థులతో కీసర సిఐ ఆంజనేయులు పోలీస్ బృందం రోడ్డు సేఫ్టీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ డదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో యువత పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐలు బి. నాగరాజు, సి.హెచ్. హరి ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5,000 జరిమానా...




పూడూరు,మేజర్ న్యూస్ (జనవరి 09):రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5,000 జరిమానా విధించినట్లు ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.క్రైమ్ నెంబర్ 123/2015 ఆఫ్ చన్గోముల్ పోలీస్ స్టేషన్ కేసు కు సంబంధించి రోడ్డు ప్రమాదం కేసులో జెఎఫ్‌సిఎం పరిగి న్యాయస్థానం నింధితునికి శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పును వెల్లడించారు.కేసు వివరాలు..మండల పధిలోని గొంగుపల్లి గ్రామానికి చెందిన యం.కిషన్ నాయక్ దోషిగా నిర్ధారించి శిక్ష విధించించారు.ఈ కేసును న్యాయమూర్తి నాగుల శిల్ప ఫైనల్ జడ్జిమెంట్ శుక్రవారం వెలువరించారు.కేసులోని సాక్ష్యాలు, రికార్డులు మరియు వాదనలు పరిశీలించిన అనంతరం, నింధితుడు నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి కారణమయ్యారని న్యాయస్థానం తేల్చింది. ఇందుకు గాను నిందితునికి 1 సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు అధికారి ఈ.శేఖర్ సమగ్రంగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో పక్కా సాక్ష్యాలను సేకరించి ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా, ప్రస్తుత ఎస్.ఐ భరత్ కుమార్ రెడ్డి తగిన సమయంలో సాక్ష్యాలను కోర్టు లో సమర్పించారు. కోర్టు కానిస్టేబుల్‌గా బి. శివ కుమార్ వ్యవహరించారు. ప్రభుత్వ తరపున ఏపీపీఓ సమీనా బేగం గారు వాదనలు వినిపించారు.ఈ తీర్పు ద్వారా రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవనే స్పష్టమైన సందేశం ప్రజలకు చేరుతుందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు...

▶▶ సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలి

▶▶ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి,09): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో డీఆర్ఓ హరిప్రియతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,... గణతంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ప్రాంగణంలో రంగురంగుల పూలతో వేదికను సుందరంగా ముస్తాబు చేయాలని జిల్లా ఉద్యానశాఖకు సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేలా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ప్రజాప్రతినిధులు, ప్రజలు వేడుకలను సౌకర్యంగా వీక్షించేలా షామియానాలు (టెంట్లు), కుర్చీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, ప్రసంగాల



సమయంలో స్పష్టమైన శబ్దవ్యవస్థ ఉండేలా సమాచార శాఖ మైకు, పీఏ సిస్టమ్ అమర్చాలని తెలిపారు. వేడుకలు ముగిసే వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహనాల రాకపోకల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లు,భవనాల శాఖ అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి కలెక్టరేట్ ప్రాంగణాన్ని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ సాంబశివరావు, సీపీఓ శేఖర్, ఉద్యానశాఖాధికారి శ్రీధర్, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు వినోద్ కుమార్, ఝాన్సీరాణి, సివిల్ సప్లై డీఎం సుగుణ బాయి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవశిష్ట పాఠశాలలో ముందస్తు భోగి, సంక్రాంతి సంబురాలు





యాలాల, మేజర్ న్యూస్ (జనవరి 09):మండలం పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా అగ్గనూర్ రోడ్డు మార్గంలో ఉన్న శ్రీ వశిష్ట పాఠశాలలో ముందుస్తు భోగి సంక్రాంతి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు.విద్యార్థులు, చిన్నారులు రంగురంగుల ముగ్గులు వేసి,గాలి పటాలు ఎగురవేసి, హరిదాసు వేషధారణలో చిన్నారులు ఆనందంగా సంక్రాంతి సంబరాలలో అలరించారు.ఈ ఉత్సవాల్లో పాఠశాల ప్రిన్సిపల్ రిజ్వానా బేగం మాట్లాడుతూ..... మన పండుగుల్లో సంక్రాంతి పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగ అని,ఈ పండుగకు పల్లెల్లో ధాన్యరాసులతో వర్ధిల్లుతాయని తెలిపారు. అనంతరం రంగువల్లుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రిజ్వానా బేగం, ఇంచార్జ్ రాధిక, వ్యాయామ ఉపాధ్యాయుడు హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పెద్దపులి ఖాసీం





యాలాల, మేజర్ న్యూస్(జనవరి 09):తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు దేవనూర్ గ్రామంలోని 8వార్డులో తీవ్ర మంచినీటి సమస్య ఉన్నది అని తెలియజేయడంతో తక్షణమే బోరు వేయించారు.ఖాసీం స్థానిక నాయకులు తెలుపడంతో బోర్ వేయించి మోటార్ బిగించి ప్రజలకు నీటినిసమస్య తీర్చడం జరిగింది.దేవనూరు గ్రామంలో నీటి సమస్య తీర్చినందుకు ప్రజలు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అడిగిన వెంటనే నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మా గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవనూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దపులి ఖాసీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శ్రీనివాస్,హన్మ్యానాయక్, కెఎస్ఎస్,బి పరమేశ్వర్,కోస్గి రవి గౌడ్,బొడ్కా ఎల్లప్ప,డి శ్రీనివాస్,మైబెల్లి,కొస్గి మొగులయ్య, యం.చెన్నప్ప,యం.నర్సింలు,యువ నాయకులు 4వార్డు సభ్యులు చిన్నిలి,ప్రవీణ్ కుమార్,వి.లక్ష్మణ్ నగేష్,మంత్రి శ్రీనివాస్,కె.గోపాల్, రఫిక్,హాజీ ముస్తఫా,యం.శ్రీనివాస్, రాజు,మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## పండుగకు ఊరెళ్తున్నారా....? జాగ్రత్త...!

▶▶ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

▶▶ చైనా మాంజా వాడితే కఠిన చర్యలు ▶▶ జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 09):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూర్లకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుర్కపల్లి జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య సూచించారు.

పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇళ్లలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు వంటి వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలను చాలా వరకు నివారించవచ్చని చెప్పారు. సంక్రాంతి దృష్ట్యా చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

★చైనా మాంజాపై నిషేధం:

చైనా మాంజాను విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ గురువయ్య హెచ్చరించారు. రోడ్డుపై వాహనదారులకు చైనా మాంజా తగిలి తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ దారాన్ని మాత్రమే ఉపయోగించి పతంగులు ఎగరవేయాలని సూచించారు.

### అంతారం పాఠశాలలో యువజన దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు

★ప్రధానోపాధ్యాయుడు హన్మంత్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 09):స్వామి వివేకానందుని జీవితం యువతకు ఆదర్శనీయమని, అలాంటి మహనీయుడి జీవితం గురించి తెలుసుకుని వారి సందేశాన్ని అనుసరించి జీవితాన్ని చక్కదిద్దుకునే బాధ్యత యువతపై ఉందని అంతారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముడావత్.హన్మంత్ నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం ఎంపియూపిఎస్ లో 12న స్వామి వివేకానంద జయంతి,యువజన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వారి యొక్క కుటుంబ నేపథ్యం, భవిష్యత్తు లక్ష్యం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు మిద్దె హన్మంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా..?తస్మాత్ జాగ్రత్త.....!

## ★సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 09):రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ......, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షితంగా పండుగలను జరుపుకోవచ్చని తెలిపారు.



# సేద్యం తగ్గితే మనిషి మనుగడ ప్రశ్నార్థకంసబ్సిడీ వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 09)సేద్యం తగ్గితే మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా రాయితీపై పనిముట్ల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 52 మంది రైతులకు సబ్సిడీ పనిముట్ల ను ఆయన అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాతలను మరింత ప్రోత్సహించేందుకు రాయితీపై యాంత్రికరణ పనిముట్లు అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని గుర్రంగుట కాలనీలో ఇండ్ల మధ్యన ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మాట్లాడుతూ త్వరలోనే డంపింగ్ యార్డ్ ను తరలించి కాలనీవాసుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలోమార్కెట్ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాలుగు మండలాలలోని వివిధ గ్రామాల సర్పంచులు బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, రజిత దేవయ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, గుర్రం కేశవులు, నిట్ట నారాయణ, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారి ఉష, ఏడిఏ శోభారాణి, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్,ఏవో లు శ్రీనివాస్ గౌడ్, రేణుక చక్రవర్తి, కవిత, అరుణకుమారి, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గడువూ తీరలేదు.. గతీ తప్పలేదు..!

## మైనింగ్ శాఖ అనుమతులతోనే నిర్వహణ


GOVERNMENT OF TELANGANA
ASSISTANT DIRECTOR OF MINES & GEOLOGY RANGAREDDY
TEMPORARY PERMIT OF DISPATCH OF MINOR MINERAL
(UNDER RULE - 9(iv) of TSMMC Rules 1966)

TPHolder ID : TP13300139
Permit No : T13RGR0118
Date:31 Dec 2025

Temporary Permit is hereby granted to Sri.Agro Alimena Taire LLP to dispatch of 10000.000MT of Gravel situated in survey No 20/Part , o/e. 0.728 (Ha) in Sangam village Keshampet Mandal RANGAREDDY District in consideration of payment of sum of Rs. 260000.00 being the seginiorage fee on the said quantity, subject to the following conditions:

1. The Temporary Permit is valid from this day 31 Dec 2025 and shall expire on 28 Feb 2026
2. The Permit is not transferable.
3. The Mineral shall be brought for booking at By Road
4. The Permit shall be surrenderd after the quantity noted there in dispatched to the Department within a week after the last consignment of dispatch along with the dispatch particulars by signing the details of the name consignee, the date of dispatch etc.
5. Holder of the permit shall allow the executive staff and the officers of the Department of Mines & Geology to inspect and Check Measure the Minor Mineral in all stages of Movement.
6. The Department has the right to claim amount by way of difference of seigniorage fee based on the scrutiny of the sale documents and the check measurement.
7. Failure to comply with any of the above conditions shall entitle withdrawal of the permit or cancellation of the same.
8. All Work places shall have adequate arrangements to provide sanitizers, water and Soap to wash hands at convenient places 24X7.
9. All Workers/employees shall wear standard masks without fail.
10. All Workers/employees shall maintain social distancing of more than two meters from each other.

Issued By.
Name : M. Narsi Reddy
Designation : ASSISTANT DIRECTOR
Office : RANGAREDDY

Note : This is a Digitally Signed Certificate, doesn't require physical signature.

గ్రావెల్ తరలింపుకు మైనింగ్ శాఖ ద్వారా పొందిన అనుమతి పత్రం

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జనవరి 09): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, మైనింగ్ శాఖ అనుమతుల మేరకే పనులు కొనసాగుతున్నట్లు ఆగ్రోఅలిమేనాటేర్ ఎల్ఎల్పి నిర్వాహకులు స్పష్టం చేశారు. శుక్రవారం కేశంపేట మండలంలోని సంగెం గ్రామంలో సర్వే నెంబరు 20 నందు కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, రవాణా విషయమై నిర్వాహకులు స్పందించారు. ప్రభుత్వం నుండి అన్ని శాఖల అనుమతులు పొందిన తరువాతనే నిబంధనలకు లోబడి మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన అనుమతి పత్రాలను మీడియాకు అందించారు. గడువు ముగిసినా మట్టి తవ్వకాలు జరుపుతున్నారనే వార్తలు నిజం కాదన్నారు.

# నిఖార్సైన వార్తలతో ప్రజల గుండెల్లో నిలిచిన సూర్య దిన పత్రిక...

▶▶ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి ▶▶ సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బైటింటి ఈశ్వర్ రెడ్డి



మేడిపల్లి, మేజర్ న్యూస్( జనవరి 09):నిఖార్సైన వార్తలతో ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక దినపత్రిక సూర్య అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు నాయకులతో కలిసి సూర్య దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న పత్రిక అని కొనియాడారు.రానున్న రోజుల్లో కూడా అదే తరహాలో పనిచేసి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగానే ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐ రెడ్డి మహేందర్, రంగారెడ్డి, మనోహర్ రెడ్డి, చంద్రసేనా రెడ్డి, మల్లేష్, సూర్య మేడిపల్లి మండల సూర్య ప్రతినిధి నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంను కలిసిన రామేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 9) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని చేవెళ్ల మండలం చన్‌వెళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.రామేశ్వర్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

# వాస్తవాలకు నిలువుటద్దం సూర్య దినపత్రిక...

▶▶ మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి ▶▶ సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీఐ



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 09):వాస్తవాలకు నిలువుటద్దం సూర్య దినపత్రికని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి అన్నారు.ఈ మేరకు శుక్రవారం సూర్య దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం సి ఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ...... నిఖార్సైన వార్తలతో బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడుతున్న ఏకైక పత్రిక సూర్య దినపత్రిక అని అన్నారు.పత్రిక మొదలైన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న పత్రిక అని కొనియాడారు.ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగానే సూర్య దినపత్రిక ఉండాలని ఆకాంక్షించారు.సమాజాన్ని మేల్కొలిపే వార్తలను అందిస్తున్న యాజమాన్యానికి, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నర్సింగ్ రావు, ఉదయ్ భాస్కర్, శివకుమార్, కృష్ణయ్య,వీరబాబు,యాకయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామాన్ని సల్లగా సూడు తల్లి....

▶▶ సర్పంచ్ కొప్పుల సరిత శ్రీకాంత్ రెడ్డి ▶▶ కుత్బుల్లాపూర్‌లో ఘనంగా మైసమ్మ బోనాలు



పూడూర్ ,మేజర్ న్యూస్,(డిసెంబర్ 09): గ్రామ దేవతల అనుగ్రహంతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సర్పంచ్ కొప్పుల సరిత శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా మైసమ్మ బోనాలు చేశారు.అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. మహిళలు బోనాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీకాంత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పాపయ్య గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి ,మల్లేశం, నారాయణ, యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాపై ఉక్కుపాదం బాలాపూర్ పోలీసుల కఠిన తనిఖీలు

సంక్రాంతి పండుగ వేళ ప్రజల భద్రతే లక్ష్యంగా చర్యలు



బాలాపూర్, మేజర్ న్యూస్(జనవరి 08):బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజల ప్రాణాలు, భద్రతను కాపాడే దిశగా పోలీసులు కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు.ప్రమాదకరమైన చైనా మాంజా విక్రయాలపై నిషేధం అమలు చేసేందుకు అనేక దుకాణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాపూర్ ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ చైనా మాంజా విక్రయిస్తున్నట్లు ఎవరైనా పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని స్పష్టంగాహెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా కొన్ని దుకాణాల నుంచి చైనా మాంజాను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత కేసులు నమోదు చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.పండుగలో భద్రతే ప్రథమ ప్రాధాన్యం సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు వెళ్లే ప్రజలు తమ ఇళ్లను సక్రమంగా తాళం వేసి, సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని పోలీసులు సూచించారు.అలాగే టెర్రస్‌లు, పై అంతస్తుల నుంచి గాలిపటాలు ఎగురవేసే పిల్లలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని కోరారు. గాలిపటాల కోసం విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల వద్దకు వెళ్లవద్దని, అలా చేస్తే ప్రాణాపాయ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.సురక్షిత సంక్రాంతికి పోలీసులకు సహకరించాలి

సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా, అపఘాతాలు లేకుండా జరుపుకోవాలని, ఇందుకు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని బాలాపూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భావండ్ల నవీన్ కుమార్ అంతక్రియలకు బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్ ఆర్థిక సహాయం



గండిపేట్, మేజర్ న్యూస్(జనవరి 09) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని గంధం గుడా జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్. క్వాటర్స్ లో నివసించే బావాండ్ల నవీన్ కుమార్ గురువారం మృతి చెందడంతో. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. అంతక్రియలకు బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు 10 రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీ

-షాబాద్‌లో వెలిగిన క్రీడాజ్యోతి - విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి వెంకటేశ్వర్లు




షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 09)షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను, ప్రతిభను క్రీడల ద్వారా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సీఎం కప్ క్రీడలు ఈనెల 17 నుండి 22 వరకు గ్రామ పంచాయతీ స్థాయిలో, 28 నుండి 31 వరకు మండల రూరల్/అర్బన్ స్థాయిలో, ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, గ్రామ సర్పంచ్ గుండాల అశోక్, పీడీలు సత్యనారాయణ, బాబయ్య, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయురాలు సుశీల, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జినుగుర్తి హైస్కూల్,ఎంపీపీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు...

★విద్యార్థులకు ముగ్గుల పోటీల నిర్వహణ





తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( జనవరి 09) ః తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగప్ప, జినుగుర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మడపతి చరణ్, గ్రామ పెద్దలు రామ్ లింగారెడ్డిలు హజరయ్యారు.హైస్కూల్‌లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, సంప్రదాయాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కీసరలో హత్యాయత్నం.....

▶▶ దొడ్ల డైరీ మేనేజర్‌పై తల్వార్‌తో దాడి ▶▶ పెండింగ్ బకాయిలపై వాగ్వాదమే కారణం ▶▶ నిందితుడు అరెస్టు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 09):కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున హత్యాయత్నం ఘటన చోటు చేసుకుంది. పెండింగ్ బకాయిల అంశంపై జరిగిన వాగ్వాదం చివరకు హింసాత్మకంగా మారింది.శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? కీసర టౌన్‌కు చెందిన చినింగని కిరణ్ (27) గత నాలుగేళ్లుగా కీసర చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో దొడ్ల డైరీ ఫ్రాంచైజీ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో దొడ్ల డైరీ సంస్థ మేనేజర్ శ్రీనివాస్‌తో బకాయిల వసూలు, ఇతర అంశాలపై చర్చించేందుకు కీసర ఎక్స్‌రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర కలిశాడు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.వాగ్వాదం మరింత ఉద్రిక్తతకు దారి తీసిన వేళ, నిందితుడు తన వద్ద ఉన్న తల్వార్‌తో శ్రీనివాస్‌పై మెడ, ముఖం సహా శరీరంలోని పలు భాగాలపై దాడి చేశాడు. ఈ దాడిలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే చికిత్స నిమిత్తం ఈసీఐఎల్‌లోని శ్రీకర హాస్పిటల్‌కు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని కీసర ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు వెల్లడించారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) ఆమనగల్లు పట్టణంలోని వివేక విద్యా భారతి పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన భోగి మంటలు, రంగ వల్లులను ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము పరిశీలించి పాల్గొన్నారు.అనంతరం ఆయన సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించి రంగ వల్లులలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల గౌరవాధ్యక్షులు పుల్లయ్య, కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహబూబ్, ఉపాధ్యాయులు అజ్ర, మల్లేష్, స్వప్న, అరుణ, షమీమ్, రత్నకుమారి, నజీర్, మీనా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 09):గత పదిహేను రోజుల క్రితం కుల్కచర్ల మండల పరిధిలోని ఘణాపూర్ గ్రామానికి చెందిన ల్యాగల వెంకటయ్య అకాల మరణం పట్ల 2005-06 పదవ తరగతి బాల్య మిత్రులు విచారం వ్యక్తం చేస్తూ మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. శుక్రవారం ఘణాపూర్ గ్రామానికి వెళ్ళి మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పీరంపల్లి.శ్రీనివాస్, గందె ప్రసన్నకుమార్, గజ్జి.రామకృష్ణ, జోగు బాల్ రాజు, ఆంజనేయులు, చెన్నకేశవులు, శేఖర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య..



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 09):కొందరు వ్యక్తులు తీవ్ర పదజాలంతో దూషించి, కొట్టడంతో మనస్తాపం చెంది చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన మాసని రామయ్య (55) అనే వ్యక్తి తన ఇంటి ముందు ఉన్న జామ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని,ఈ సంఘటనకు ముందు, గురువారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన చిట్యాల వెంకటయ్య,చిట్యాల శ్రీనివాస్,చిట్యాల ఆనంద్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి మృతుడైన మాసని రామయ్యను అతని ఇంటి వద్ద బూతు మాటలతో దూషించి, కట్టెతో కొట్టినట్లు మృతుడి భార్య సత్యమ్మ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన మాసని రామయ్య అదే రోజు రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,విధి నిర్వహణలో ఉన్న వైద్యుడు పరీక్షించి మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించి అవసరమైన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నదని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.

## బూత్ బలపడితేనే ఎన్నికల్లో విజయం...

★ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి,09):మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు బసవపురం నరసయ్య హాజరయ్యారు. మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ మరియు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రతి బూత్ బలంగా ఉండాలని స్పష్టం చేశారు. పార్టీకి బూత్ అధ్యక్షులే వెన్నెముకలని పేర్కొంటూ, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం, ప్రజలతో నిరంతర సంబంధం, పార్టీ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లడం ద్వారా ఎన్నికల్లో విజయాన్ని సాధించవచ్చని తెలిపారు.బూత్ నిర్మాణ అభియాన్ ద్వారా పార్టీ సంస్థాగత బలాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని నేతలు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో, క్రమశిక్షణతో పనిచేసి పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

సూర్య

10

శనివారం

10 జనవరి 2026

# బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 08):బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో సంప్రదాయ సంస్కృతి, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. హెచ్ ప్రసాద్ నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మహిళా సాధికారత సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. ఈ వేడుకలను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. చి. వెంకట్ రెడ్డి మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. ఎన్. జ్యోతి సమన్వయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు, గాలిపటాల తయారీ పోటీలు నిర్వహించగా, యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. రాజ్‌కుమార్తో పాటు అధ్యాపకులు డా. రామ్ రాజ్ (బోటనీ), డా. నరసింహ (కామర్స్), డా. నరసింహ రాజ్, డా. వెంకన్న (హిస్టరీ), శ్రీ రోహిత్, శ్రీ సురేందర్, శ్రీ సురేష్ (గణితం) తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. మహిళా అధ్యాపకులు డా. కిరణ్మయి, డా. రేవతి, సుస్మిత, విజయశ్రీ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, బహుమతులు ప్రిన్సిపాల్ డా. చి. ప్రసాద్ అందజేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం సంప్రదాయ ముగ్గులు, రంగురంగుల గాలిపటాలతో పండుగ శోభను సంతరించుకుంది.

# బిఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటితతకి నీళ్లు ఇచ్చాం... అత్యధిక ఇండ్లు నిర్మించాం..




- ప్రతి ఇంటికి నీరు ఇచ్చాం... అత్యధిక ఇండ్లు నిర్మించాం
- కనివిని ఎరుగని అభివృద్ధి సంక్షేమ కర్యాక్రమాలు చేపట్టాం
- బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రగతిని ప్రతి ఇంటికి తెలియజేద్దాం
- మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేద్దాం...
- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం...

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 09 ):బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి నల్లా నీరు ఇచ్చి ప్రజల త్రాగు నీటి సమస్యలను దూరం చేశాం. రాష్ట్రంలోనే అత్యధిక డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయించుకుని నిర్మాణాలను పూర్తి చేశామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలను చర్చించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో కనివిని ఎరుగని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా అని, మనం చేపట్టిన ప్రగతి సంక్షేమాన్ని ప్రతి ఇంటికి వివరించి, కాంగ్రెస్ 420హామీలను ప్రజలల్లో ఎండగడదాం అని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రగతిని అధఃపాతాలానికి తీసుకెళ్లారని, ప్రజలు బిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు అని అన్నారు. ఇందుకు నిదర్శనం సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు అని తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కనివిని ఎరుగని అభివృద్ధి చేశాం అని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాను ఎగరవేద్దాం అని, బిఆర్ఎస్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా వ్యవహరిద్దాం అని, గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. అభివృద్ధి సంక్షేమాలను విస్మరించి బిఆర్ఎస్ పై అనవసర నిందలు వేస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వివరించారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం...

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం ధైర్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడిదాం అని అంజయ్యయాదవ్ కార్యకర్తలకు సూచిలంచారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. టికెట్ ఎవరికి వచ్చిన కష్టపడి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ రాష్ట్ర చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎంస్ నటరాజన్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యలక్ష్మి, ఆకుల శ్రీశైలం, నక్కల వెంకటేష్, లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకలు లంకాల రాఘవేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు పండుగలే ప్రతీకలు

- లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- విజేతలకు నగదు బహుమతులు అందజేసిన కొండ విజయ్ కుమార్




షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 09) సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలే ప్రతీకలని రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయిలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయడంతో పాటు, పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షాబాద్ సర్పంచి అశోక్, ఉపసర్పంచి రాహుల్ గుప్త, ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్, హోప్ ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తుర్కయంజాల్ లో అధికారుల కళ్ళేదుటే అనుమతులకు విరుద్ధంగా భారీగా అక్రమ నిర్మాణాలు






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 09 ): తుర్కయంజాల్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. డివిజన్ పరిధి రాగన్నగూడ సర్కిల్ కార్యాలయంకు సమీపంలో అధికారులు రాకపోకలు కొనసాగించే సాగర్ ప్రధాన రహదారిలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పెద్ద ఎత్తున్న భారీ సెల్లర్ నిర్మాణం కొనసాగిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పల్ విమర్శలకు తావిస్తుంది. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే చిన్న చితక నిర్మాణాలపై చర్యలు తీసుకునే అధికారులు వారి కళ్ళేదుటే భారీ అక్రమ సెల్లర్ నిర్మాణం పనులు జరుపుతుంటే చర్యలు తీసుకోకపోవడంతో అధికారులకు పెద్ద ఎత్తున్న ముడుపులు చెల్లడంతోనే కనీసం కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మున్సిపాలిటీ నుండి జిహెచ్‌ఎంసిలోకి మారిన కనీసం జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యామేమిటని స్థానికులు మండిపడ్తున్నారు. అంతే కాకుండా అను మతులకు మించి పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగిస్తూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై పల్ విమర్శలు గుప్పుమంటున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో కిందిస్తాయి సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది కావడంతో ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే పలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై సర్కిల్ అధికారులకు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మించే అక్రమ నిర్మాణాలు సక్రమాలుగా ఎందుకు నిలుస్తున్నాయని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని సర్కిల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

# గుట్టం పల్లిలో నేడు స్వయం పాలనా దినోత్సవం.



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్:( జనవరి:9): మండల పరిధిలోని గుట్టం పల్లి లో నీ పాఠశాలలో ఈ రోజు స్వయం పాలనా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఈర నీ జంగయ్య మాట్లాడుతూ విద్యార్థు లే ఉపాధ్యాయులు అయిన వేల అని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ రోజు కలెక్టర్ నుండి డి ఈ ఓ, ఎం. ఈ ఓ, వివిధ స్థాయిలలో విద్యార్థులు పాత్రలు పోషించారు. ఇదే స్థాయిలో ప్రతివిద్యార్థి పట్టుదలతో నేను కలెక్టర్ ను అవుతానని సంకల్పముతో ఉండి ఇటూ తల్లిదం ద్రు ల హాశయము నెరవేర్చాలని సర్పంచ్ జంగయ్య కోరారు. ప్రధానో పద్యాయులు విఠల్ మాట్లాడుతూ మా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సర్పంచ్ జంగయ్య కృషిచేయాలని విఠల్ విన్నవించారు. పాఠశాలపాడుబడ్డ దని ఆయన తెలిపారు. కొద్దిపాటి వర్షం పడితేచాలు పాత బిల్డింగ్ పైనుండి వర్షం నీరు గదులలో కురుస్తోంది అని ఆయన అవేదన వ్యక్తం చేశారు. మీరు ఎలాగైనా వచ్చే జనవరి 26. కళ్ల బిల్డింగ్ కు పెయింట్ వేయించాలని ఆయన కోరారు. అనంతరం సర్పంచ్ జంగయ్య స్పందించి నేను వీలైనంత త్వరగా స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ను కలిసి నూతన భవనం మంజూరు చేపిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రజనీకాంత్, మాజీ ఎం పి టి సి లు, బండి లక్ష్మీనారాయణ, పులిమద్ది గోపాల్, బండి గోపాల్, కే. శ్రీనివాస్ రెడ్డి, మామిడి పల్లి నర్సింహులు, బి, రమేశ్, జి. ప్రతాప్ రెడ్డి, జి. సంజీవరెడ్డి, జిల్లేళ్ళ బీమయ్య, బబ్లూ, సి. కే. శ్రీనివాస్, మల్కా నీ దేవేందర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లదండ్రులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కొల్కులపల్లి సర్పంచ్ దంపతులకు కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షుడి సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామసర్పంచ్‌గా రెండో పర్యాయం గెలుపొందిన భట్టు అనురాధరెడ్డి, మండలంలో అత్యధిక జి.పిలలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్‌ల గెలుపుకు కృషిచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలను శుక్రవారం మండల పరిధిలోని పడమటితాండకు చెందిన కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జటావత్ లాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి గతకొంత కాలంగా ఇంట్లో విశ్రాంతి పొందిన తాను హైద్రాబాద్‌లో భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలుపడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నందున రాబోవు స్థానిక ఎన్నికల్లో సైతం గ్రామపంచాయతి ఎన్నికల ఫలితాల మాధిరిగా మాడ్గుల మండలంలో అత్యధిక ఎంపిటిసి స్థానాలతో పాటు ఎంపిపి, జడ్పిటిసి స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.